మాస్టర్ చెఫ్ దాము కన్నుమూత.. సీఎం విజయ్ తీవ్ర విచారం

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

హైదరాబాద్. | ఎడిటర్:- వై. రమ నాగరాజు | సంపుటి:-32 | సంచిక:-238 | సోమవారం 26-10-2026

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు - తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9059548848

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా

- మహారాష్ట్రకు సీఎం రేవంత్ రెడ్డి
- సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా
- తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు బోర్డు నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డి ముంబై పర్యటన కారణంగా అధికారులు హాజరుకాలేరని వెల్లడి
- మంగళవారానికి సమావేశాన్ని తిరిగి షెడ్యూల్ చేసిన కేఆర్ఎంబీ

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీపై చర్చించేందుకు సోమవారం (అక్టోబర్ 26) జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ భేటీని మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు బోర్డు ప్రకటించింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ముంబై పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కాలేరని తెలంగాణ ఇంజనీర్-ఇన్-చీఫ్ కేఆర్ఎంబీకి లేఖ ద్వారా తెలియజేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన కీలక చర్చల నిమిత్తం ముఖ్యమంత్రి మహారాష్ట్రకు వెళుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కారణం చేత సమావేశాన్ని వాయిదా వేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న - మిగతా 2 లో

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

- అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష
- నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం
- హైదరాబాద్ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం

హైదరాబాద్ : కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని - మిగతా 2 లో

టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు

- తెలంగాణ కీలక పోర్టల్ టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి
- సర్వర్‌ను హ్యాక్ చేసి డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసిన నేరగాళ్లు
- రాన్సమ్‌వేర్ దాడిగా నిర్ధారణ.. కేసు నమోదు చేసిన సైబర్ బ్యూరో
- పరిశ్రమల శాఖ ఫిర్యాదుతో ఐటీ చట్టం కింద దర్యాప్తు ప్రారంభం
- సేవలు పునరుద్ధరించేందుకు అధికారుల ప్రయత్నాలు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వానికి చెందిన కీలకమైన టీజీ-ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను సులభతరం చేసే ఈ 'గవర్నమెంట్ - మిగతా 2 లో

నమో ఘాట్‌లో భారత వాయుసేన ఎయిర్ షో



- విన్యాసాలను వీక్షించిన ప్రధాని మోదీ
- ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో భారత వాయుసేన 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన వైమానిక ప్రదర్శన ముగిసింది
- నమో ఘాట్ వద్ద జరిగిన ముగింపు వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు

ఢిల్లీ : భారత వాయుసేన 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో వైమానిక ప్రదర్శన చేపట్టింది. నమో ఘాట్ వద్ద జరిగిన ముగింపు వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఆయన వెంట రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. ఈ సందర్భంగా వాయుసేన - మిగతా 2 లో

సౌదీ మక్కాలో క్షిపణి ముప్పు

- అధికారుల అత్యవసర హెచ్చరిక
- భారతీయులకు ఎంబసీ కీలక సూచనలు
- సౌదీ అరేబియాలో మక్కా, జెడ్డా, తాయిఫ్ ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగే అవకాశం ఉందంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు
- తర్వాత ప్రమాదం తొలగిపోయిందని ప్రకటించారు

ఢిల్లీ : పశ్చిమాసియా ప్రాంతంలో యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారుల దాడులు తీవ్రరూపం దాల్చడంతో సౌదీ అరేబియాలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. శనివారం సౌదీ పవిత్ర నగరమైన మక్కాలో వైమానిక దాడులు జరిగే అవకాశం ఉందంటూ అధికారులు అత్యవసర హెచ్చరికలను జారీ చేశారు. ఆ తర్వాత - మిగతా 2 లో

ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు

- విదేశాంగ మంత్రి జైశంకర్
- ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు అని విదేశాంగ మంత్రి అన్నారు
- ప్రపంచ దేశాలు దృఢ సంకల్పంతో ఏకమై దీనిని ఎదిరించాలని పిలుపునిచ్చారు

ఢిల్లీ : ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా వాడుకోవడాన్ని అంగీకరించబోమని విదేశాంగ మంత్రి - మిగతా 2 లో

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'

- ఇది ఒక తీర్థయాత్ర లాంటిది: 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ
- 12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం
- ఈ ప్రయాణం ఒక తీర్థయాత్ర లాంటిదని అభివర్ణించిన మోదీ
- సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి
- శ్రోతలు చూపిన ఆత్మీయత, అనురాగం తనకు అమూల్యమైన ఆస్తి అని వ్యాఖ్య
- కుటుంబ సభ్యుడిలా దేశ ప్రజలతో కనెక్ట్ అయ్యే అవకాశం లభించిందన్న ప్రధాని

ఢిల్లీ : తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన - మిగతా 2 లో

ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట

- పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 43 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో పోటీ లేకుండా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు
- ఎవరికి పదవి ఇవ్వాలనేది గ్రామస్థులే నిర్ణయిస్తారు

అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల జోరు కొనసాగుతుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ 2026 అక్టోబర్ 21న ప్రారంభమై, అక్టోబర్ 23 సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ క్రమంలో ఎంతో మంది అభ్యర్థులు నామినేషన్లు జారీ చేశారు. ఈ ఎన్నికల్లో విజయం కోసం తమ అదృష్టాన్ని పరీక్షించుకునే వాళ్లు కొందరైతే కొన్ని - మిగతా 2 లో

ఇప్పుడు జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే

- రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి
- రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయన్న విజయసాయి
- అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు నామినేషన్లు చించేస్తున్నారని ఆరోపణ
- 2021 నాటి వైసీపీ అరాచకం కంటే పదింతల అరాచకం ఇప్పుడుందని విమర్శలు
- రాష్ట్ర అభివృద్ధికి మూడో రాజకీయ ప్రత్యామ్నాయమే పరిష్కారమని పునరుద్ఘాటన

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో జరుగుతున్నది ఎన్నికలు కాదని, కేవలం గ్యాంగ్ వార్ మాత్రమేనని ఆయన ధ్వజమెత్తారు. రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. - మిగతా 2 లో

బంగాళాఖాతంలో వాయుగుండం వేగంతో కదులుతున్న 'అర్నబ్'

- బంగాళాఖాతంలో వాయుగుండం స్థిరంగా కదులుతోంది
- గంటకు 5 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం ముందుకు కదులుతోందని వాతావరణ శాఖ తెలిపింది
- ఇది తీవ్ర వాయుగుండంగా సోమవారానికి తుపానుగా బలపడతుందని అధికారులు హెచ్చరించారు
- అక్టోబర్ 28న ఏపీ తీరాన్ని తాకవచ్చని అంచనా
- తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ వేగంతో గాలులు
- ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ

అమరావతి : బంగాళాఖాతంలో వాయుగుండం స్థిరంగా కదులుతోంది. ప్రస్తుతం విశాఖకు 880 కిలోమీటర్లు, కాకినాడకు 980 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 1,080 కి.మీ, బాపట్లకు 1,150 కి.మీ, దూరంలో ఇది కేంద్రీకృతమైంది. గంటకు 5 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం ముందుకు కదులుతోందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఇది తీవ్ర వాయుగుండంగా రూపాంతరం చెందుతుందని వెల్లడించింది. సోమవారానికి తుపానుగా బలపడతుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.ఈనెల 27న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 28 ఉదయానికి అతి తీవ్ర తుపానుగా బలపడి, మధ్యాహ్నానికి బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ తుపానుకు బంగ్లాదేశ్ సూచించిన 'అర్నబ్' పేరు పెట్టిన విషయం తెలిసిందే.హోంమంత్రి కీలక ఆదేశాలు: తుపాను పొంచి ఉండటంతో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. వచ్చే 5 రోజులు ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా వర్షాలు.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో - మిగతా 2 లో

సంపాదకీయం

మితవాదులకు ఊతం

నెల క్రితం మొదలైన ఫ్రాన్స్ విద్యార్థి ఉద్యమం తగ్గుముఖం పట్టకపోగా, బలపడుతోంది, సమాజంలోని ఇతర వర్గాల ప్రత్యక్ష, పరోక్ష మద్దతుతో విస్తరిస్తోంది. స్కూళ్ళ స్థితిగతులను మెరుగుపరచాలంటూ మొదలైన నిరసనలకు తోడుగా పెరుగుతున్న ఇంధన ధరలు, క్షీణిస్తున్న ప్రజాసేవలు, ఖరీదవుతున్న ఇళ్ళు ఇత్యాది పలు సమస్యలు ఈ నిరసనలకు ఆజ్యంపోస్తున్నాయి. పారిస్ సహా అనేకనగరాల్లో విధ్వంసకాండ, లూటీలు సాగుతూ, వారసత్వ సంపదగా ఫ్రాన్స్ సగర్వంగా చెప్పుకొనే పలు అద్భుతమైన భవనాలు సైతం తగలబడిపోవడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. కార్మికసంఘాలు, రైతులు, సామాన్యప్రజలు కూడా వచ్చిచేరడంతో, కేవలం నెలరోజుల్లో ఈ ఆందోళన స్వరూపమే మారిపోయింది. అత్యంత కర్కశంగా ఈ నిరసనలను అణచివేయబోతున్నానంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు చేస్తున్న హెచ్చరికలతో మరింత హింసాయుతమైన పరిణామాలు చూడవలసి రావచ్చు.ఫ్రాన్స్‌లో విధ్వంసానికి వలసదారులే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు యూరప్‌లోని చాలా దేశాల నాయకులకు సమధికోత్సాహాన్నిచ్చాయి. 'ఫ్రాన్స్ తగలబడుతోంది.. పూర్తిభిన్నమైన మరో ప్రపంచం నుంచి, గుండెలనిండా ద్వేషాన్ని నింపుకున్న వారి వలసలు, ఒకప్పుడు గొప్పగా వెలిగిన ఈ దేశాన్ని ముక్కలు చేశాయి. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా, సరిహద్దులు మూసివేయండి, మీ దేశాన్ని కాపాడుకోండి' అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మధ్యంతర ఎన్నికల్లో ఉభయసభల్లోనూ ఉన్న ఆ కాస్త మెజారిటీ కూడా రిపబ్లికన్ పార్టీ కోల్పోనుందన్న సంకేతాల నేపథ్యంలో, ఫ్రాన్స్ దారుణపరిస్థితులను చూపి అమెరికా జనాన్ని రెచ్చగొట్టడం ట్రంప్‌కు అవసరం. అమెరికా ఘనమైన వారసత్వాన్ని కాపాడి, దానిని గ్రేట్ ఎగైన్ చేయడానికే తాను వలసలను అడ్డుకుంటున్నాననీ, లేనిపక్షంలో మనమూ ఫ్రాన్స్‌లాగా కూలిపోతామని ఆయన సూచిస్తున్నారు. వర్ధమాన దేశాల కోసం ఐరోపా సరిహద్దులను తెరవడానికి పాశ్చాత్య ఉదారవాదులు కారణమనీ, మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌ను డెమోక్రాట్లు కనుక కైవసం చేసుకుంటే, ఫ్రాన్స్‌కు పట్టిన దుర్గతే తమకూ పడుతుందని అమెరికన్ ఓటర్లు గుర్తించాలని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సలహా ఇచ్చారు.ఫ్రాన్స్ ఎంతో ఉదారంగా వలసలను అనుమతించడమే ఈ మహాఘోరానికి కారణమన్న రీతిలో యూరప్‌లోని ట్రంప్ తరహా నాయకులంతా వ్యాఖ్యలు చేస్తున్నారు. వలసలు ఒక్కటే ఫ్రాన్స్ తగలబడటానికి కారణమా? అన్న ప్రశ్నను అటుంచితే, ఫ్రాన్స్‌తో పాటు ఎన్నికలు జరగబోతున్న స్పెయిన్, ఇటలీ, పోలాండ్, గ్రీస్‌లలో వలసవ్యతిరేక వాదనలతో మితవాదులు రాజకీయంగా లబ్ధిపొందేందుకు తెగ ప్రయత్నిస్తున్నారు. యూరప్ అంతటా ఆయాదేశాల్లో అశాంతికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రజాసమస్యలన్నీ వెనక్కుపోయి, వలసలు, మతం చుట్టూ విమర్శలు ప్రధానంగా సాగుతున్నాయి. కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ ఈ హింసకు కారణమనీ, దీనివెనుక ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్ ఉన్నదంటూ మరికొందరు కుట్రసిద్ధాంతాలు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశంలో సీజేపీ ఉద్యమాలకూ, ఫ్రాన్స్ విద్యార్థి నిరసనలకూ మధ్య ఆశయాల్లో ఆదర్శాల్లో గల పోలికలను పక్కనబెట్టి ఇదంతా ఐదుఖండాల్లో, యాభైఐదుకుపైగా సంస్థల సమన్వయంతో సాగుతున్న అంతర్జాతీయ కుట్ర అని ఒక అమెరికన్ చానెల్ వాదిస్తోంది. ఇరాన్‌తో ఎడతెగని యుద్ధం చేస్తూ ఇంధనం, ఎరువుల కొరతకు కారణమై ప్రపంచాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టినవారే ఈ తరహా ఆందోళనల వెనుక విచ్ఛిన్నకరశక్తులున్నాయని ప్రచారం చేయడం విచిత్రం.ఫ్రాన్స్‌లో మరో ఆర్నెల్లలో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నందున ఈ అల్లర్లు కచ్చితంగా ఫలితాలపై ప్రభావం చూపుతాయి. పలుసర్వేల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న పచ్చిమితవాద నేషనల్ ర్యాలీ నాయకురాలు మెరినే లీపెన్‌కు ఇవి మరింత లబ్ధిచేకూర్చవచ్చు. భారతదేశంలో వివిధరాష్ట్రాల్లో అత్యంత దుర్భరమైన స్థితిలో ఉన్న స్కూళ్ళ చిత్రాలను సీజేపీ నాయకులు కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్‌లోనూ దాదాపు ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి. సగానికిపైగా స్కూళ్ళు అరవైయేళ్ళకు పైబడినవే. టీచర్ల కొరత, కారుతున్న పైకప్పులు, కిటకిటలాడుతున్న తరగతి గదులతో ఫ్రాన్స్‌లో సైతం బడులు కడుదయనీయస్థితిలో ఉన్నాయన్నది వాస్తవం. నిరసనకారుల డిమాండ్లలో అత్యధికం సరైనవేనని అంగీకరిస్తూనే, పరిష్కారాలు చూపడం కాక, ఉద్యమాన్ని కఠినంగా అణచివేస్తానని మేక్రాన్ ప్రతిజ్ఞలు చేయడం విచిత్రం.

ఇప్పుడు జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే. బీహార్‌ను మించి పోయి, రెండు కుటుంబాలకు చెందిన ఒక హిందూ కుల గ్యాంగ్, మరో మైనారిటీ మతానికి చెందిన గ్యాంగ్‌లు మన రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రెండు కుటుంబ గ్యాంగులకు అధికారం దక్కకుండా చేస్తే తప్ప ఏపీలో ప్రజలకు రక్షణ ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అభివృద్ధి కేవలం మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వలనే సాధ్యమవుతుందని, అదే ఏపీకి శరణ్యమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు.. ఈ ముగ్గురు కలిసి ఒక కూటమిగా ఏర్పడి, స్థానిక ఎన్నికల్లో పోటీపడి నామినేషన్లు చించేస్తున్నారు" అని విమర్శించారు. 2021లో వైసీపీ చేసిన అరాచకం కంటే పదింతలు ఎక్కువ అరాచకం స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట

మొదటిపేజీ తరువాయి - కారణాల రీత్యా తమ నామినేషన్లను ఉపసంహరించుకునే వాళ్లు మరికొందరుంటారు. అయితే ఎవర్ని విజయం వరిస్తుందనేది మాత్రం తెలిసేది పోలింగ్?, లెక్కింపు తర్వాతే. కానీ ఒకవేళ ఏకగ్రీవం అయితే మాత్రం ఎలాంటి టెన్షన్ ఉండదు.? కానీ అలాంటివి చాలా అరుదు. కానీ ఆ పంచాయతీలో 43 ఏళ్లుగా ఏకగ్రీవంగా ఎన్నిక జరుగుతుంది. మరీ ఇంతకీ అదెక్కడో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట: బాపట్ల జిల్లా వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ 1983లో ఏర్పాటైంది. ఇందులో కఠారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం, కొత్తపాలెం, చల్లారెడ్డిపాలెం గ్రామాలు ఉండగా ప్రధానంగా యాదవులు, మత్స్యకారులు, చేనేతలు ఎక్కువగా జీవిస్తున్నారు. పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 43 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో పోటీ లేకుండా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఎవరికి పదవి ఇవ్వాలనేది గ్రామస్థులే నిర్ణయిస్తారు. ఒకవేళ ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట నిర్వహించి, ఎక్కువ పాడుకున్న వారికి పదవి ఇస్తారు. వేలం పాట సమయంలో వచ్చిన డబ్బును అన్ని గ్రామాలు సమానంగా పంచుకుని, అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారు.తాజాగా పంచాయతీ పరిధిలోని పొట్టిసుబ్బయ్యపాలెం, చల్లారెడ్డిపాలెం ఎంపీటీసీ స్థానాలకు ఎక్కువ మంది పోటీకి సిద్ధం కాగా శుక్రవారం వేలంపాట నిర్వహించారు. అయితే ఈ రెండు స్థానాలకు 10 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వేలం దక్కించుకున్న అభ్యర్థులు మినహా మిగతా వారు నామినేషన్లు ఉపసంహరించుకునేలా గ్రామ పెద్దలు చర్చలు జరుపుతున్నారు. త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కఠారిపాలేనికి సర్పంచి, కొత్తపాలేనికి ఉపసర్పంచి పదవులు ఇచ్చేలా పెద్దలందరూ కలిసి నిర్ణయించుకున్నట్లు సమాచారం.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా

మొదటిపేజీ తరువాయి - కేఆర్ఎంబీ, సమావేశాన్ని మంగళవారానికి రీషెడ్యూల్ చేసింది. ఈ మార్పునకు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు అధికారికంగా తెలియజేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, నీటి పంపిణీకి సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.

టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి.. నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు

మొదటిపేజీ తరువాయి - టు బిజినెస్' (జీ2బీ) ప్లాట్‌ఫారమ్ సర్వర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడంతో పోర్టల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటనపై 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో' (టీజీసీఎస్‌బీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.అక్టోబరు 22న రాత్రి 11:36 గంటలకు ఈ సైబర్ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోర్టల్ అప్లికేషన్ పనిచేయకపోవడంతో టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. క్లౌడ్4సీ అనే సంస్థ సహకారంతో సర్వర్‌ను రీస్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లోతుగా పరిశీలించగా.. ఎస్‌క్యూఎల్ సర్వర్ ఏజెంట్ సర్వీస్ ఆగిపోయినట్లు తేలింది. పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమవడంతో ఇది సాధారణ సాంకేతిక సమస్య కాదని, హ్యాకింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చారు.సర్వర్‌లో మెషిన్ ఐడెంటిఫయర్‌తో కూడిన ఒక రాన్‌సమ్‌నోట్ కనిపించింది. హ్యాకర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను కూడా అందులో ఉంచారు. డేటాను తొలగించకుండా, డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసి నిలిపివేయడంతో దీనిని రాన్‌సమ్‌వేర్ దాడిగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సంగా సురేశ్ శనివారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన టీజీసీఎస్‌బీ అధికారులు, ఐటీ చట్టంలోని సెక్షన్ 43 (కంప్యూటర్ వ్యవస్థలకు నష్టం), సెక్షన్ 66 (సైబర్ నేరాలు) కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం టీజీ-ఐపాస్ సేవలు అందుబాటులో లేవు. హ్యాకర్లు డేటాను కాపీ చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డేటాబేస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, సోమవారం నాటికి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.॥

బంగాళాఖాతంలో వాయుగుండం , వేగంతో కదులుతున్న 'అర్నబ్'

మొదటిపేజీ తరువాయి - భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల--విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని ఆ సమయంలో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దని సూచించారు. రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వ్యాప్తి చేయవద్దని తెలిపారు.12 జిల్లాలపై ప్రభావం: అర్నబ్ తీవ్ర తుపాను

కారణంగా 12 జిల్లాల్లో అత్యంత భారీవర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది ఈ నెల 28 నాటికి తీవ్ర ప్రభావం చూపనున్నట్లు వెల్లడించారు. మరోవైపు తుపాను ప్రభావంపై ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావంతో ఈ నెల 27, 28 తేదీల్లో విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అతి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ నెల 29 నాటికి తుపాను తీవ్రత కాస్త తగ్గనుంది. ఆ రోజు ఏలూరు, పశ్చిమగోదావరి, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.మరోవైపు అత్యవసర పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ అధికారులను ఆదేశించారు. తుపాను పరిస్థితులపై టెలికాన్ఫరెన్స్ ద్వారా 12 జిల్లాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

నమో ఘాట్‌లో భారత వాయుసేన ఎయిర్ షో

మొదటిపేజీ తరువాయి - చేపట్టిన విన్యాసాలను మోదీ వీక్షించారు.గంగానది తీరాన భారత యుద్ధ విమానాలు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. సుఖోయ్, తేజస్ యుద్ధవిమానాలు సహా పలు హెలికాప్టర్లు తమ సత్తా చాటాయి. మూడు కిరణ్ విమానాలు వీ ఆకారంలో త్రివర్ణ పతాక రంగులను గగనతలంలో వెదజల్లుతూ దూసుకెళ్లగా, వీ×-17 హెలికాప్టర్లు ఓంకార్ ఆకృతిలో కనువిందు చేశాయి. సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం, సారంగ్ హెలికాప్టర్ల బృందం చేసిన సాహసోపేత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన రఫేల్ యుద్ధవిమానాలు కూడా విన్యాసాల్లో పాల్గొన్నాయి. ఇంకా ఈ ప్రదర్శనలో తేజస్, లైట్ కాంబాట్ హెలికాప్టర్ 'ప్రచండ్', -76, -78, -295, -32 వంటి విమానాలతో పాటు, -30 అత్యాధునిక యుద్ధ విమానాలు ప్రదర్శితమయ్యాయి.అంతకుముందు ప్రధాని మోదీ వారణాసిలో రోడ్ షో నిర్వహించారు. వేలాది మంది స్థానికులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు బీజేపీ జెండాలు, జాతీయ త్రివర్ణ పతాకం, పూలు, సాంప్రదాయ డప్పులతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రధానమంత్రి తన వాహనం నుంచి జనసమూహానికి అభివాదం చేయగా, ప్రజలు "హర్ హర్ మహాదేవ్", "జై శ్రీరామ్" అంటూ నినాదాలు చేశారు. ప్రధానమంత్రి మోదీ వారణాసి పోలీస్ లైన్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నమో ఘాట్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మార్గం పొడవునా ఎనిమిది స్వాగత కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి కేంద్రం వద్ద మహిళలు, ఆ తర్వాత ఇతర బృందాలు ఆయనకు స్వాగతం పలికారు. పోలీస్ లైన్స్ ప్రధాన గేటు, పోలీస్ లైన్స్ క్రాసింగ్, ఖజూరి-మఖ్బూల్ ఆలం రోడ్డులోని యెస్ బ్యాంక్, హుకుల్‌గంజ్ తిరుముహాని, చౌకాఘాట్ కలప మార్కెట్, సిటీ రైల్వే స్టేషన్, గోల్ గడ్డా క్రాసింగ్, రైల్వే అండర్‌పాస్, నమో ఘాట్ సమీపంలోని సీఎన్‌జీ స్టేషన్ వద్ద, అనేక చోట్ల టెంట్లు ఏర్పాటు చేసి ఈ పాయింట్లను నెలకొల్పారు.అటు ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ అరవింద్ లిమిటెడ్ నెలకొల్పిన నూతన వస్త్ర పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం పరిశ్రమలో మహిళా కార్మికులతో ప్రధాని ముచ్చటించారు. అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన, ఈ నూతన పరిశ్రమ ద్వారా స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి ఇది ఎంతో దోహదం చేస్తుందని వెల్లడించారు. వారణాసిలో తయారైన దుస్తులను అరవింద్ సంస్థ అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయనుందని వివరించారు. అంతకుముందు ప్రధాని మోదీ ఆదివారం ఉదయం వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మిర్జాముురాద్‌కు వెళ్లారు.

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'

మొదటిపేజీ తరువాయి - 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు.దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళులు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు.చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత

స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు

మొదటిపేజీ తరువాయి -
జైశంకర్ అన్నారు. కొన్ని దేశాలు ఉగ్రవాదం పట్ల కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ ముప్పు ఇంకా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత అనుభవాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతున్నా, కొన్ని దేశాలు ఇప్పటికీ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాయని పాకిస్థాన్‌ను పరోక్షంగా విమర్శించారు. దిల్లీలో జరిగిన చిన్మయ మిషన్ 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన ఎక్కడో ఒక చోట జరిగే యుద్ధం, ప్రపంచమంతటా ఉన్న శాంతికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించారు."ఉగ్రవాదం శాంతికి మరో ప్రాణాంతక ముప్పు. దానిని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. దానిని ఎన్నటికీ సమర్థించలేం. ఎన్నడూ హేతుబద్ధం చేయలేం. అయినప్పటికీ, అన్ని దేశాలు ఏమాత్రం సహనాన్ని ప్రదర్శించకపోవడం వల్ల ఇది కొనసాగుతూనే ఉంది. చరిత్ర ఎన్నో పాఠాలు నేర్పినప్పటికీ, కొన్ని దేశాలు ఇప్పటికీ రాజకీయ లెక్కలకే ప్రాధాన్యతనిస్తున్నాయి.ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలను ప్రస్తావించిన జైశంకర్? దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సంక్షోభాల సమయంలో ఐక్యరాజ్యసమితి కేవలం ప్రేక్షకపాత్ర వహించకూడదని, నాయకత్వం వహించి పరిష్కార మార్గాలకు బాటలు వేయలాని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం లోపభూయిష్టమైన ప్రపంచంలో జీవిస్తున్నామని, అయితే దాన్ని మరింత మెరుగుపరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దాని ప్రభావం ఆ ప్రాంతానికే పరిమితం కాదని జైశంకర్ స్పష్టం చేశారు. ఒక చోట జరిగే సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా శాంతికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని దేశాలు శాంతిని కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదం, యుద్ధాలు ప్రపంచ దేశాల భద్రతతో పాటు అభివృద్ధిపైనా ప్రభావం చూపుతాయని ఆయన వ్యాఖ్యానించారు. చరిత్ర నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను కొన్ని దేశాలు విస్మరిస్తున్నాయని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదం విషయంలో రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, అన్ని దేశాలు ఒకే విధమైన కఠిన వైఖరిని అవలంబించాలని సూచించారు.ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలను ప్రస్తావిస్తూ, సమస్యలను పరిష్కరించుకోవడానికి దౌత్యం, చర్చలే మార్గమని జైశంకర్ అన్నారు. యుద్ధాల వల్ల ఏర్పడే సంక్షోభాలను మరింత తీవ్రతరం చేయకుండా, చర్చల ద్వారా పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. భారత్ మొదటి నుంచి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. చర్చలు, దౌత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనే భారత వైఖరి ప్రపంచ దేశాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం అనేక సమస్యలు ఉన్నప్పటికీ, పరిస్థితులను మెరుగుపరిచేందుకు దేశాలు నిరంతరం కృషి చేయాలని జైశంకర్ అభిప్రాయపడ్డారు. యుద్ధాలు, హింసకు బదులుగా శాంతి, సహకారం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రపంచ దేశాల మధ్య పరస్పర అవగాహన పెరిగినప్పుడే సంక్షోభాలకు పరిష్కారాలు కనుగొనడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రపంచంలో అభివృద్ధి, శ్రేయస్సు ఒకవైపు, సంఘర్షణ, హింస మరోవైపు ఉంటాయని జైశంకర్ అన్నారు. ఈ రెండింటినీ విడివిడిగా చూడలేమని పేర్కొన్నారు. ప్రపంచీకరణ, సంక్లిష్టమైన సరఫరా గొలుసులు, పరస్పరం అనుసంధానమైన మార్కెట్ల నేపథ్యంలో ఒక ప్రాంతంలో నెలకొనే అస్థిరత ఇతర ప్రాంతాలపైనా ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రపంచంలోని కొంతమంది ప్రజలు మాత్రమే శ్రేయస్సుతో జీవిస్తూ, మిగిలిన వారు లేమిలో కొనసాగితే స్థిరమైన అభివృద్ధి సాధ్యం కాదని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం సహా ప్రపంచం ఎదుర్కొంటున్న ఉమ్మడి ముప్పులపై దేశాలు మరింత స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ, అన్ని వ్యక్తీకరణల్లోనూ ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సమాజం దృఢ సంకల్పంతో ఏకం కావాలని పిలుపునిచ్చారు.

సౌదీ మక్కాలో క్షిపణి ముప్పు

మొదటిపేజీ తరువాయి - వైమానిక రక్షణ వ్యవస్థలు తిప్పికొట్టడంతో ప్రమాదం తొలగిపోయినట్లు ప్రకటించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. జెడ్డా, యన్బు, రియాద్, తాయిఫ్ ప్రాంతాల్లోనూ ఇలాంటి హెచ్చరికలు జారీ చేసి, తర్వాత పరిస్థితులు సద్దుమణిగినట్లు సౌదీ పౌర రక్షణ విభాగం తెలిపింది. నేషనల్ ఎర్లీ వార్నింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా మక్కా ప్రావిన్స్ ప్రజల్ని అప్రమత్తం చేసినట్లు ఎక్స్‌లో వెల్లడించింది. ప్రజలు భద్రతా సూచనలు పాటించాలని, గుమిగూడొద్దని, ప్రమాదాలకు సంబంధించిన దృశ్యాలను చిత్రీకరించవద్దని సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో 911 కు ఫోన్ చేయాలని స్పష్టం చేసింది.యెమెన్‌లోని హూతీ మిలీషియా తాయిఫ్, యన్బు నగరాలవైపు ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను సౌదీ వైమానిక రక్షణ వ్యవస్థలు అడ్డుకొని ధ్వంసం చేశాయి. ఈ మేరకు సౌదీ అరేబియా నేతృత్వంలోని సంకీర్ణ దళాల అధికార ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కీ అల్ మాల్కీ వెల్లడించారు. అంతకుముందు రియాద్‌వైపు ప్రయోగించిన మరో బాలిస్టిక్ క్షిపణిని కూడా అడ్డుకున్నట్లు సంకీర్ణ దళాలు ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సౌదీ పౌర, కీలక మౌలిక సదుపాయాల భద్రతపై ఆందోళనలు పెరిగాయి. అక్టోబర్ 21న కింగ్ ఫహాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, సౌదీ ఆరాంకోకు చెందిన షైబా చమురు క్షేత్రంపై దాడులు జరిగాయి. ఈ ఘటనల్లో ఒక భారతీయుడు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ దాడుల్ని ఇదివరకే భారత్ ఖండించింది.అల్ జజీరా రిపోర్ట్ ప్రకారం- యెమెన్‌లోని తాయిఫ్ ప్రాంతంలో సౌదీ మద్దతు ఉన్న ప్రభుత్వ దళాలు, హూతీ తిరుగుబాటుదారుల మధ్య తీవ్ర ఘర్షణలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇక్కడ ఫిరంగి దాడులు, వైమానిక దాడులు జరిగినట్లు నివేదికలు పేర్కొన్నాయి. సౌత్ యెమెన్‌లోని అల్- మకాత్రా కోటపై హూతీలు దాడి చేసినట్లు పేర్కొంది. ఇదే సమయంలో యెమెన్‌లోని సాదా ప్రావిన్స్‌లో అల్- సలేం, కితాఫ్, అల్ బఖా ప్రాంతాలపై మళ్లీ వైమానిక దాడులు జరిగినట్లు హూతీ మీడియా వెల్లడించింది.హూతీ తిరుగుబాటుదారులు, సౌదీ ప్రభుత్వ దళాల మధ్య దాడుల నేపథ్యంలో సౌదీ అరేబియాలోని భారతీయులకు అక్కడి ఇండియన్ ఎంబసీ (రాయబార కార్యాలయం) కీలక సూచనలు చేసింది. భారతీయులు స్థానిక చట్టాలు, నిబంధనలు పాటించాలని సూచించింది. క్షిపణులు, డ్రోన్లను అడ్డుకునే చర్యలు, అవి పడిన ప్రాంతాలకు సంబంధించిన దృశ్యాల్ని చిత్రీకరించడం, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, ఇతరులకు షేర్ చేయడం వంటివి చేయొద్దని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే సౌదీ పౌర రక్షణ విభాగం జారీ చేసిన నోటీసుల్ని ఇండియన్ ఎంబసీ ఎక్స్‌లో పంచుకుంది. జెడ్డాలోని భారత కాన్సులేట్ కూడా ఇదే తరహా సూచనలు జారీ చేసింది.భద్రతా పరిస్థితులు, విమాన రాకపోకల్లో అంతరాయాల కారణంగా ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన సర్వీసులపై ప్రభావం పడింది. రియాద్, దమ్మామ్‌కు వెళ్లే, ఇంకా అక్కడి నుంచి వచ్చే విమానాలను 2026, నవంబర్ 7 వరకు నిలిపివేసినట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇంకా జెడ్డాకు వెళ్లే, అక్కడి నుంచే సర్వీసులను కూడా అక్టోబర్ 31 వరకు



నిలిపివేయనున్నట్లు శనివారం ప్రకటించింది. జెడ్డా, మక్కాలోని భారత కాన్సులేట్ 24 గంటల కంట్రోల్ రూమ్‌ల ద్వారా భారతీయులకు సహాయం అందిస్తోంది. అవసరమైన చోట ఆహారం, అత్యవసర మందులు, ఇతర ప్రాథమిక అవసరాలు సమకూర్చేందుకు పౌర సమాజ సంఘాలు, స్వచ్ఛంద కార్యకర్తలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది. వీసాల గడువు, విమానాల ఆలస్యం, స్వదేశానికి తిరుగుపయనం వంటి సమస్యల పరిష్కారానికి సౌదీ హజ్, ఉమ్రా మంత్రిత్వ శాఖతో సహా విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇదే సమయంలో సౌదీ పౌర మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడుల్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దాడుల్ని తక్షణమే నిలిపివేయాలని, ప్రాంతంలో శాంతియుత పరిస్థితులు నెలకొనాలని ఆశిస్తున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది.

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
సోమవారం 26-10-2026

మున్సిపల్ ఎన్నికల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల వరకు.. జనసేన సమరానికి సిద్ధం!

ప్రజా ఆదరణ ఉన్న నాయకులకే పోటీ అవకాశం -- మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్........

హైదరాబాద్ నిలువుటద్దం ప్రతినిధి: తెలంగాణలో రానున్న జీహెచ్ఎంసీ (జిహెచ్ఎంసి), మున్సిపల్ కార్పొరేషన్ల (ఎం ఎం సి), మున్సిపాలిటీల (సి ఎం సి) ఎన్నికలతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జనసేన పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావును ప్రకటించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ తన బలాన్ని నిరూపించుకునే దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి కీలక నాయకులు జనసేన పార్టీలో చేరుతుండటం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తోందన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో స్థానిక నాయకులు ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం, ఆదరణ పొందిన నాయకులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తామని మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేస్తూ జనసేనను ప్రజలకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా బలమే లక్ష్యంగా.. ఎన్నికలే ముందడుగుగా జనసేన తెలంగాణలో తన రాజకీయ కార్యాచరణను వేగవంతం చేస్తోంది. --- మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్.

మూసాపేట నల్లపోచమ్మ తల్లి సన్నిధిలో ఆధ్యాత్మిక సందడి!

శాంతిపూజలు, అన్నసమారాధనలో పాల్గొన్న బండి రమేష్ -- అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు....

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేటలోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన శాంతిపూజలు, అన్నసమారాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శాంతిపూజా కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ భక్తిభావంతో అమ్మవారికి పూజలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో సమయాన్ని గడిపారు. దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకలని, ఇటువంటి పూజా కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. అన్నసమారాధన వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (+ఎ=), ఆలయ చైర్మన్ రాచమల్ల బిక్షపతి గౌడ్, బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కర్కా పెంటయ్య, మూసాపేట డివిజన్ అధ్యక్షుడు తూము సంతోష్, అస్లాం, రాచమల్ల శేఖర్ గౌడ్, ఎల్లేష్ యాదవ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకోగా, అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

అర్హులైన పట్టభద్రులు వెంటనే ఓటరుగా నమోదు చేసుకోండి!

నవంబర్ 6 చివరి గడువు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు శేరి సతీష్ రెడ్డి పిలుపు........

కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి : ఉమ్మడి రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులకు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే పట్టభద్రులు తమ డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, మొబైల్ నంబర్‌తో సంప్రదించాలని కోరారు. అవసరమైన పత్రాలను సమర్పించిన అర్హులైన పట్టభద్రులకు నమోదు ప్రక్రియలో సహకరించి, సంబంధిత వివరాలను అందజేస్తామని వెల్లడించారు. నవంబర్ 6 చివరి తేదీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీగా పేర్కొంటూ, చివరి రోజు వరకు వేచి చూడకుండా ముందుగానే నమోదు చేసుకోవాలని శేరి సతీష్ రెడ్డి సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఓటరు నమోదుకు కావలసిన పత్రాలు: డిగ్రీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు పాస్‌పోర్ట్ సైజు ఫొటో మొబైల్ నంబర్ సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 8799909999 అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువులోగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని శేరి సతీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఓట్ బచావో -- దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ సమరశంఖం!

అక్టోబర్ 26న మొయినాబాద్‌లో రంగారెడ్డి జిల్లా స్థాయి సంయుక్త సమన్వయ సమావేశం.. శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులకు ఆహ్వానం.......

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు చేపట్టిన "ఓట్ బచావో -- దేశ్ బచావో" ప్రచార కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా స్థాయి సంయుక్త సమన్వయ సమావేశం, విలేకరుల సమావేశం అక్టోబర్ 26న సోమవారం మొయినాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యాలయం పిలుపునిచ్చింది. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు పారిజాత నర్సింహా రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగనుంది. ముందుగా విలేకరుల సమావేశం నిర్వహించిన అనంతరం జిల్లా స్థాయి సంయుక్త సమన్వయ సమావేశం చేపట్టనున్నారు. ఈ సమావేశానికి కేరళ రాష్ట్రం నుంచి ఏఐసీసీ పరిశీలకుడు మోహన్ కుమార మంగళం ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీలు), శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు), శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. ఓట్ బచావో -- దేశ్ బచావో ప్రచార కార్యక్రమానికి సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించనున్నారు.

శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులకు ఆహ్వానం

ఈ సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ, డీసీసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, లేబర్ సెల్ ప్రతినిధులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరుకావాలని కోరారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సంయుక్త విలేకరుల సమావేశం, సమన్వయ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. నిర్దేశించిన సమయానికి సమావేశ వేదికకు చేరుకోవాలని సూచించారు.

సమావేశ వివరాలు:

తేదీ: 26 అక్టోబర్ 2026, సోమవారం
సమయం: మధ్యాహ్నం 1:00 గంటలకు
వేదిక: మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం
లొకేషన్: https://maps.app.goo.gl/ChmGBAgbAoNtRdUp6?g_stRaw

ఇట్లు,
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యాలయం.

క్రమశిక్షణకు ప్రతీకగా ఆర్ఎస్ఎస్ పథసంచలన్!

కూకట్‌పల్లిలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు -- గణవేష్ ధరించి పథసంచలన్‌లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు.......

కూకట్‌పల్లి, నిలువుటద్దం ప్రతినిధి: క్రమశిక్షణ, ఐకమత్యం, సేవాభావం, సామాజిక సమరసతే సమాజ అభ్యున్నతికి పునాదులని చాటుతూ కూకట్‌పల్లి నగర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పథసంచలన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు గణవేష్ ధరించి పాల్గొన్నారు.

ఘనంగా సాగిన పథసంచలన్..

కూకట్‌పల్లిలోని జెనెసిస్ స్కూల్ వద్ద ప్రారంభమైన పథసంచలన్ క్రమశిక్షణతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ పథసంచలన్ ఈస్ట్ కమాన్, తాండ్రపాపారాయుడు సెంటర్, పాత శివాలయం, రామాలయం, శేషాద్రి కాలనీ, వెంకట్రావు నగర్ కాలనీ, శాంతినగర్ కాలనీల మీదుగా సాగి తిరిగి జెనెసిస్ స్కూల్ వద్దకు చేరుకోవడంతో ముగిసింది. ఈ సందర్భంగా స్వయంసేవకుల క్రమశిక్షణ, సమష్టి నడక, సంఘటిత భావం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమాజంలో ఐక్యతను పెంపొందించడం, ప్రజల్లో సేవాభావాన్ని బలోపేతం చేయడం, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలను ఈ పథసంచలన్ ప్రతిబింబించింది.

సమాజ శ్రేయస్సే లక్ష్యంగా విజయదశమి ఉత్సవం..

పథసంచలన్ అనంతరం ధ్వజ ప్రణామం, వక్తల పరిచయం, వారి సందేశాలతో విజయదశమి ఉత్సవ సమావేశం నిర్వహించారు. సమాజంతో కలిసి నడుస్తూ, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, ఐకమత్యం, సేవాభావం, సామాజిక సమరసత వంటి విలువలు సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, సామాజిక ఐక్యతను పెంపొందించుకుంటూ దేశ అభ్యున్నతికి కృషి చేయాలని

సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం సమష్టిగా పనిచేయడం, ప్రజల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించడం, ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను కలిగించడం వంటి ఆశయాలతో నిర్వహించిన ఈ విజయదశమి ఉత్సవం కూకట్‌పల్లిలో ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలి

ఈటల రాజేందర్ పాదయాత్రకు అఖిలపక్ష ప్రజా సంఘాల మద్దతు

పేద, అణగారిన వర్గాల ఆరోగ్యాన్ని కాపాడే వరకు పోరాటం: తిప్పారపు లక్ష్మణ్ మాదిగ

హైదరాబాద్, అక్టోబర్ 25 (): కాప్రా మండల పరిధిలోని జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ పర్యావరణ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ టూరిజం హోటల్‌లో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 27న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ నిర్వహించనున్న పాదయాత్రకు సమావేశం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. డంపింగ్ యార్డు తొలగింపు కోసం చేపట్టే ఉద్యమంలో భాగస్వాములవుతామని ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్ పాల్గొనగా, విశిష్ట అతిథిగా ఎంఆర్‌పీఎస్--ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల్లో సుమారు 80 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేదలేనని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాలు అధికంగా నివసించే ప్రాంతం కావడంతోనే పాలకులు సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారనే

ఆవేదన ప్రజల్లో ఉందన్నారు. చెత్త డంపింగ్ యార్డు కారణంగా దుర్వాసన, దోమలు, ఈగలు, వాయు కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

పేదల ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

చెత్త నిర్వహణ పేరుతో ఒక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినకూడదని లక్ష్మణ్ మాదిగ అన్నారు. డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే చిన్నారులు, వృద్ధులు, మహిళలు, కార్మిక కుటుంబాలు కాలుష్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేపట్టాలని, కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని, డంపింగ్ యార్డును తొలగించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాల్సిన

సమయంలో పేద, అణగారిన వర్గాలు కాలుష్య భారాన్ని మోయాల్సి రావడం అన్యాయమని అన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. డంపింగ్ యార్డు తొలగించే వరకు, ప్రభావిత ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని లక్ష్మణ్ మాదిగ స్పష్టం చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో, ఆయన సూచనల మేరకు ప్రజా ఉద్యమంలో ముందుంటామని తెలిపారు. ఈ నెల 27న ఈటల రాజేందర్ చేపట్టనున్న పాదయాత్రకు మద్దతుగా నిలిచి, డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కేశపాక రామచంద్ర మాదిగ, టీవీ నరసింహారావు మాదిగ, ఇటుక శ్రీకృష్ణ మాదిగ, కొండ్రపల్లి శివ మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులారా.. ఓటరుగా నమోదు చేసుకోండి!

ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల భాగస్వామ్యం కీలకం

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: కొలన్ హన్మంత్ రెడ్డి

బండారి లేఔట్‌లో పట్టభద్రుల ఓటు నమోదు అవగాహనా సదస్సు......



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నిలువుటద్దం): అర్హత కలిగిన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకుని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు

అత్యంత కీలకమని, పట్టభద్రులు ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకుని తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బండారి లేఔట్ డివిజన్, పూజిత ఎన్‌క్లేవ్‌లో డివిజన్ అధ్యక్షుడు వరగాని వాసు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు నమోదు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై పట్టభద్రులకు ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు నమోదు ప్రక్రియపై నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన వివరాలను తెలుసుకుని నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంతో పాటు, ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్ మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో పట్టభద్రుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ చైతన్యవంతమైన ఓటరుగా వ్యవహరించాలని అన్నారు. ఈ అవగాహనా కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బండారి లేఔట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నన్నపనేని యశోద దేవి, మురళి, ఆలేటి శ్రీనివాస్ రావు, మౌళేశ్వర్ రావు, రాయల దీపక్, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, పూజిత ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాత నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
సోమవారం 26-10-2026

మహిళలకు పండగలాంటి వార్త బంగారం ధర ఎంత తగ్గిందో తెలిస్తే ఎగిరి గంతేస్తారు..!

పెరుగుతున్న ముడి చమురు ధరలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను పెంచాయి. చమురు ధరలు అధికంగానే కొనసాగితే, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇది అమెరికాలో వడ్డీ రేట్లను కఠినతరం చేస్తారనే అంచనాలను పెంచింది. ఇది బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఈ కారణంగానే.

సెప్టెంబర్ చివరి రోజుల్లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. సెప్టెంబర్ 30, 2026న ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సుమారు రూ.1,48,950గా ఉండేది. ఆగస్టు చివరి రోజైన ఆగస్టు 31న, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సుమారు రూ.1,58,260గా ఉంది. అంటే, సుమారు ఒక నెల వ్యవధిలో 10 గ్రాముల బంగారం ధర రూ.9,310 మేర తగ్గిపోయింది. శాతం పరంగా చెప్పాలంటే ఆగస్టు 31 - సెప్టెంబర్ 30 మధ్య 24-క్యారెట్ల బంగారం ధర సుమారుగా 5.9% తగ్గింది. ఒక నెల, గత ఐదు రోజుల డేటా ఆధారంగా దీనిని అర్థం చేసుకుందాం.

1 / 5

ఒక నెలలో బంగారం ధర ఎంత మారింది?: బంగారం ధరల డేటా ప్రకారం సెప్టెంబర్ నెలలో కూడా ధరలు తగ్గుతూనే ఉన్నాయని తెలుస్తోంది. సెప్టెంబర్ ప్రారంభంలో 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.15,826 ఉండగా, సెప్టెంబర్ 30 నాటికి అది గ్రాముకు సుమారు రూ.14,895 కి పడిపోయింది. దీనివల్ల గ్రాముకు రూ.931 తగ్గుదల నమోదైనప్పటికీ, 10 గ్రాములకు ఏకంగా రూ.9,310 తగ్గుదల ఉంది.

2 / 5

5 రోజుల్లో బంగారం ధర ఎంత పడిపోయింది?: ఇప్పుడు ఇటీవలి భారీ తగ్గుదల గురించి చర్చిద్దాం. సెప్టెంబర్ 25న, 10 గ్రాముల 24-క్యారెట్ల బంగారం ధర సుమారు రూ.1,52,990గా ఉండేది. సెప్టెంబర్ 30న అది సుమారు రూ.1,48,950కి పడిపోయింది. అంటే కేవలం 5 రోజుల్లోనే 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.4,040 తగ్గింది. ఈ తగ్గుదల సుమారుగా 2.6%గా ఉంది. సెప్టెంబర్ 30న 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారుగా రూ.1,370 మేర తగ్గింది. ఢిల్లీలో సెప్టెంబర్ 30న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,48,950గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,36,550గా ఉంది.

3 / 5

బంగారంపై ఒత్తిడి ఎందుకు ఉంది? బంగారం అంతర్జాతీయ ధర డాలర్లలో నిర్ణయిస్తారు. అందువల్ల డాలర్ బలపడినప్పుడు, ఇతర దేశాలలోని కొనుగోలుదారులకు బంగారం మరింత ఖరీదైనదిగా మారుతుంది. ఇది డిమాండ్‌పై ఒత్తిడిని కలిగించే అవకాశం ఉంది. ఇటీవలి క్షీణతకు బలమైన డాలర్ కూడా ఒక కారణంగా ఉంది.

4 / 5

అదనంగా, పెరుగుతున్న ముడి చమురు ధరలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను పెంచాయి. చమురు ధరలు అధికంగానే కొనసాగితే, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇది అమెరికాలో వడ్డీ రేట్లను కఠినతరం చేస్తారనే అంచనాలను పెంచింది. ఇది బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఈ కారణంగానే సెప్టెంబర్ 28న అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు సుమారు 1.5% తగ్గాయి, అదే సమయంలో దేశీయ వీజశలోని గోల్డ్ ఫ్యూచర్స్ కూడా తీవ్రంగా పడిపోయాయి.

ట్రైన్ జర్నీ క్యాన్సిల్ చేసుకున్నారా..? మీ టికెట్‌ను వేరేవారికి ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు ఇలా చేస్తే సింపుల్



ట్రైన్ టికెట్ బుక్ చేసుకున్న తర్వాత ప్రయాణం రద్దు చేసుకున్నారా..? టికెట్ ఛార్జీలు వృథా అయినట్లేనని భావిస్తున్నారా..? నో టెన్షన్. మీరు ప్రయాణం చేయనప్పుడు మీ కుటుంబసభ్యుల పేరు మీదకు టికెట్ బదిలీ చేసేయొచ్చు. ఆ ప్రాసెస్ ఎలా? అనేది ఇప్పుడు చూద్దాం.

ట్రైన్ జర్నీ చేసేందుకు ఎక్కువమంది ముందుగానే ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకుంటారు. దీని వల్ల కంగారు పడాల్సిన అవసరం ఉండదు. రైలు బయల్దేరే సమయానికి స్టేషన్‌కు చేరుకుని హాయిగా ట్రైన్ ఎక్కొచ్చు. ముందే రిజర్వేషన్ చేసుకోవడం వల్ల బెర్త్ దొరుకుతుందా..? లేదా? అనే టెన్షన్ ఉండదు. ముందే బెర్త్ బుక్ అయి ఉంటుంది గనుక ఎలాంటి టెన్షన్ లేకుండా హాయిగా ప్రయాణం చేయవచ్చు.

1 / 5

అయితే టికెట్ బుక్ చేసుకున్న తర్వాత కొన్నిసార్లు అనివార్య పరిస్థితుల్లో కొంతమంది ప్రయాణం రద్దు చేసుకుంటూ ఉంటారు. ఇలాంటి సమయంలో టికెట్ ఛార్జీలు వృథా అయినట్లేనని చాలామంది అనుకుంటారు. టికెట్ క్యాన్సిల్ చేస్తే కొంతమొత్తంలో ఛార్జీలు కట్ అవుతాయి. దీని వల్ల డబ్బులు నష్టపోతాయని చాలామంది భావిస్తుంటారు. కానీ చాలామందికి తెలియని ఒక విషయం ఒకటి ఉంది.

2 / 5

మీ టికెట్‌ను వేరేవారి పేరు మీదకు బదిలీ చేయవచ్చు. మీరు ప్రయాణం చేయనప్పుడు మీ పేరుపై ఉన్న టికెట్‌ను కుటుంబసభ్యుల పేరుపైకి ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. విద్యార్థులు తమ విద్యాసంస్థలోని ఇతర విద్యార్థులకు, పెళ్లి బృందం అదే టీమ్‌లోని ఇతరులకు, ఎన్‌సీసీ క్యాడెట్లు మరో క్యాడెట్‌కు, ప్రభుత్వ ఉద్యోగులు మరో ఉద్యోగికి టికెట్‌ను బదిలీ చేసుకునే అవకాశం ఉంది. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, కుమారుడు, కుమార్తె, భార్య లేదా భర్తకు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు.

3 / 5

కుటుంబసభ్యుల పేరు మీదకు మార్చాలంటే.. ట్రైన్ బయల్దేరడానికి 24 గంటల ముందు రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లి రాతపూర్వకంగా అభ్యర్థించాలి. మీ టికెట్‌తో పాటు అర్హులైనవారి ఆధారాలను అందించాలి. ఇక విద్యార్థులు 48 గంటల ముందు టికెట్ బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాలి. విద్యాసంస్థ నుంచి రాతపూర్వకంగా అభ్యర్థన పెట్టాల్సి ఉంటుంది. పెళ్లి బృందాలు 48 గంటల ముందే రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. ఇక ఎన్‌సీసీ క్యాడెట్లు 24 గంటల ముందు బదిలీ చేసుకోవాలి.

4 / 5

ప్రభుత్వ ఉద్యోగులు అధికారిక విధులపై వెళ్తున్నప్పుడు.. ఒకరి టికెట్ మరొకరికి బదిలీ చేయవచ్చు. రైలు బయల్దేరడానికి 24 గంటల ముందే దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక్కసారి మాత్రమే పేరు మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. పదే పదే మార్చుకోవడానికి రైల్వే నిబంధనలు అంగీకరించవు.

యమహా లవర్స్‌కు షాక్ ఆ పాపులర్ బైక్ బైక్ నిలిపివేత?



యమహా ఒక ప్రజాదరణ పొందిన బైక్‌ను నిలిపివేయవచ్చు. స్పోర్ట్స్ బైక్ ప్రియులకు యమహా R15 ఒక ముఖ్యమైన ఆకర్షణ. ఈ కంపెనీ R15 కు చెందిన అనేక బైక్‌లను విక్రయిస్తుంది. యమహా R2 విడుదల తర్వాత కంపెనీ తన మోటార్‌సైకిల్ స్థానాన్ని.. యమహా భారత మార్కెట్లో తన బైక్ లైనప్‌లో ఒక పెద్ద మార్పు చేయవచ్చు. R15 సిరీస్‌లోని అత్యంత ఖరీదైన బైక్‌ను కంపెనీ నిలిపివేయవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ సిరీస్‌లో విభిన్న ఫీచర్లతో కూడిన అనేక బైక్‌లు ఉన్నాయి. వాటిలో R15 వీ అగ్రశ్రేణి బైక్. యమహా R2 విడుదల తర్వాత కంపెనీ ఈ బైక్‌ను నిలిపివేయవచ్చని సమాచారం. యమహా ఒక ప్రజాదరణ పొందిన బైక్‌ను నిలిపివేయవచ్చు. స్పోర్ట్స్ బైక్ ప్రియులకు యమహా R15 ఒక ముఖ్యమైన ఆకర్షణ. ఈ కంపెనీ R15 సిరీస్‌లో అనేక బైక్‌లను విక్రయిస్తుంది. యమహా R2 విడుదల తర్వాత కంపెనీ తన మోటార్‌సైకిల్ స్థానాన్ని మార్చవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ విషయంలో కంపెనీ యమహా R15 వీ ఉత్పత్తిని నిలిపివేయవచ్చు. దీనివల్ల యమహా R15 వి4, యమహా R2 మధ్య గణనీయమైన అంతరం ఏర్పడుతుంది. అయితే, యమహా ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి సమాచారాన్ని విడుదల చేయలేదు. ప్రస్తుతం R15 వీ అనేది యమహా R15 వి4, R2 మధ్య స్థానంలో ఉంది.

కారణం ఏమై ఉండవచ్చు?

ఈ బైక్ కంపెనీ 155సీసీ ఇంజిన్‌తో పనిచేస్తుంది. కానీ R15 వి4 కంటే ఎక్కువ ఫీచర్లు, మరింత ప్రీమియం ఫినిషింగ్‌ను అందిస్తుంది. ఈ బైక్‌ను నిలిపివేయడం =-సిరీస్ లైనప్‌ను సరళీకృతం చేస్తుంది. దీనితో యమహా R15 వి4 మరింత అందుబాటులోకి వస్తుంది. =2 తదుపరి దశగా మారుతుంది.

తక్కువ ధరలో స్పోర్ట్స్ బైక్ అనుభూతిని కోరుకునే వారు R15 ను ఎంచుకోవచ్చు. అదే ప్రీమియం ఫీచర్లు, అధిక పనితీరును కోరుకునే వారికి R2 అందుబాటులో ఉంటుంది.

ధర ఎంత?

ఈ యమహా బైక్‌ల ధరలను పరిశీలిస్తే, యమహా R15 ధర రూ.1.59 లక్షలు కాగా, యమహా R15 ధర రూ.1.75 లక్షల నుండి రూ.1.79 లక్షల మధ్య ఉంది. యమహా R15 వీ ధర రూ.1.90 లక్షల నుండి రూ.2 లక్షల మధ్య ఉంది. ఇటీవల విడుదలైన యమహా R2 ధర రూ.2.3 లక్షల నుండి రూ.2.4 లక్షల మధ్య ఉండగా, యమహా R2 వీ ధర రూ.2.53 లక్షలుగా ఉంది.

ఒకవేళ యమహా R15 వీ ఉత్పత్తి నిలిపివేస్తే, R2, R15 సిరీస్‌ల మధ్య ధరల వ్యత్యాసం రూ.51,000కి పెరుగుతుంది. ప్రస్తుతం ఈ వ్యత్యాసం రూ.30,000గా ఉంది.

వాట్సప్ వాడేవారికి బ్యాడ్ న్యూస్ ఛార్జీలు కడితేనే మెస్సేజ్‌లు అక్టోబర్ 1 నుంచే అమల్లోకి

వాట్సప్ వినియోగదారులకు బ్యాడ్ న్యూస్. అక్టోబర్ 1వ తేదీ నుంచి బిజినెస్ మెస్సేజ్‌లకు ఛార్జీలు విధించనున్నట్లు మెటా ప్రకటించింది. ఇకపై సర్వీస్ మెస్సేజ్‌లకు కూడా ఛార్జీలు వసూలు చేయనుంది. టోకెన్ల పద్దతిలో ఈ ఛార్జీలు ఉంటాయని మెటా వెల్లడించింది. ఈ వివరాలు చూద్దాం.. వాట్సప్ వ్యాపారులకు షాకిచ్చింది. వాట్సప్ బిజినెస్ మెస్సేజ్‌లకు ఇక నుంచి ఛార్జీలు వసూలు చేయనున్నారు. ఇప్పటివరకు సాధారణ వినియోగదారుల తరపోలోనే బిజినెస్ సర్వీస్ మెస్సేజ్‌లు ఉచితంగా అందించనుండగా.. ఇక నుంచి ఉచిత సేవలు బంద్ కానున్నాయి. వ్యాపారుల నుంచి బిజినెస్ మెస్సేజ్‌లకు ఛార్జీలు వసూలు చేయాలని వాట్సప్ నిర్ణయం తీసుకుంది. ప్రతీ మెస్సేజ్‌కు ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇది వ్యాపారులను తీవ్ర ప్రభావితం చేయనుంది. యుటిలిటీ, అథెంటికేషన్ మెస్సేజ్‌ల తరహాలోనే సర్వీస్ మెస్సేజ్‌లకు కూడా అదే రేట్లను వసూలు చేయనుంది. ఈ రుసుంలను అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత సెప్టెంబర్ 30వ తేదీ నాటికి చెల్లింపు పద్దతిని సమోదు చేయని వ్యాపారులకు సర్వీస్ మెస్సేజ్‌లను డెలివరీ చేయడం నిలిపివేస్తామని ప్రకటించింది.

అక్టోబర్ 1 నుంచి కొత్త ఛార్జీలు..

అక్టోబర్ 1వ తేదీ నుంచి బిజినెస్ మెస్సేజ్‌లకు ఛార్జీలను విధించనున్నారు. సెప్టెంబర్ 30 నాటికి చెల్లింపు పద్దతిని నమోదు చేయని వ్యాపారులకు సర్వీస్ మెస్సేజ్‌లను డెలివరీ చేయడం నిలిపివేస్తామని మెటా హెచ్చరించింది. 24 గంటల సర్వీస్ విండోలో పంపిన కొన్ని రియాక్షన్లకు కూడా వ్యాపారులు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం మార్కెటింగ్, యుటిలిటీ, అథెంటికేషన్ టెంప్లేట్ మెస్సేజ్‌ల కోసం మాత్రమే వ్యాపారుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నారు. సర్వీస్ మెస్సేజ్‌లు నవంబర్ 1, 2024 నుంచి ఉచితంగా అందిస్తుండగా..24 గంటల కస్టమర్ సర్వీస్ విండోలో కస్టమర్లకు రిప్లై ఇచ్చేందుకు పంపే యుటిలిటీ మెస్సేజ్‌లు జూలై 1,2025 నుంచి ఫ్రీగా అందిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ రెండూ కేటగిరీలకు కూడా ఛార్జీలు విధించనున్నారు. ప్రతీ మెస్సేజ్‌కు కూడా ఛార్జీలు వసూలు చేయనున్నారు.

ఎంత ఛార్జీలు విధిస్తారు..?

ఆగస్టు 1 నుండి మెటా టోకెన్ల పద్దతిలో ఛార్జీలు విధిస్తుంది. ఇన్‌పుట్ ప్రాసెసింగ్, సొంత డెలివరీ ఇది రెండింటినీ కవర్ చేస్తుంది. ప్రపంచవ్యాప్త రేటు ప్రతి 1 మిలియన్ టోకెన్లకు $2గా నిర్ణయించారు. ఒక సాధారణ మెస్సేజ్ సుమారు 20,000 నుండి 25,000 టోకెన్లను ఉపయోగిస్తుంది. అంటే ఒక్కో మెస్సేజ్‌కు దాదాపు 4-5 సెంట్లు ఖర్చవుతుంది. మరింత సంక్లిష్టమైన ఇంటరాక్షన్‌లకు ఎక్కువ టోకెన్లు అవసరం కావచ్చు. అందువల్ల వాటికి ఖర్చు కూడా ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల వ్యాపారులపై మరింత భారం పడనుందని చెప్పవచ్చు. దేశంలోని వ్యాపారులపై ఇది తీవ్ర ప్రభావం చూపనుందని చెప్పవచ్చు. సామాన్యులకు దీని వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. కేవలం వ్యాపార అవసరాల కోసం వాట్సప్ వాడేవారికి మాత్రమే ఛార్జీలు వర్తిస్తాయి.

ప్రయాణికులకు అలర్ట్ అక్టోబర్, నవంబర్‌లలో ప్రత్యేక రైళ్లు ఖాళీ బెర్త్‌ల వివరాలు ఇవే!

రానున్న దసరా, దీపావళి పండగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకునే కొద్దీ ఈ ఖాళీ సీట్ల సంఖ్య మారుతూ ఉంటుంది. పండగ ప్రయాణం సుఖమయంగా సాగేందుకు వీలుగా.. రానున్న దసరా, దీపావళి పండగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. అక్టోబర్, నవంబర్ 2026 నెలల్లో వివిధ ప్రాంతాలకు నడిచే ఈ స్పెషల్ ట్రైన్లలో బెర్త్‌ల లభ్యత వివరాలను రైల్వే శాఖ విడుదల చేసిం ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేసుకునేందుకు వీలుగా సెప్టెంబర్ 29 రాత్రి 8.00 గంటల సమయానికి అందుబాటులో ఉన్న ఖాళీ సీట్లు/బెర్త్‌ల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించింది.

కేరళ, తమిళనాడు, ఇతర దక్షిణ రాష్ట్రాల వైపు వెళ్లే రైళ్లు:

హైదరాబాద్ - కొల్లాం (07193) (శనివారం):

- అక్టోబర్ 24 - 208 బెర్త్‌లు ఖాళీ
- అక్టోబర్ 31 - 484 బెర్త్‌లు ఖాళీ
- నవంబర్ 07 - 379 బెర్త్‌లు ఖాళీ
- నవంబర్ 28 - 212 బెర్త్‌లు ఖాళీ

చర్లపల్లి - తిరువణ్ణామలై (07001) (గురువారం):

- అక్టోబర్ 08 - 112,
- అక్టోబర్ 15 - 155
- అక్టోబర్ 22 - 250
- అక్టోబర్ 29 - 518 బెర్త్‌లు ఖాళీ.
- నవంబర్ 05 - 590
- నవంబర్ 12 - 223
- నవంబర్ 19 - 391
- నవంబర్ 26 - 552 బెర్త్‌లు ఖాళీ.

చర్లపల్లి - సెంగోట్టై (07191) (రేణిగుంట, మదురై మీదుగా) (శుక్రవారం):

- అక్టోబర్ 09 - 543
- అక్టోబర్ 16 - 497
- అక్టోబర్ 23 - 607
- అక్టోబర్ 30 - 628 బెర్త్‌లు ఖాళీ.
- నవంబర్ 06 - 550
- నవంబర్ 13 - 612
- నవంబర్ 20 - 617
- నవంబర్ 27 - 627 బెర్త్‌లు ఖాళీ.

కర్ణాటక, ఇతర రాష్ట్రాల వైపు వెళ్లే రైళ్లు:

జాల్నా - యలహంక (07601) (ఆదివారం):

- అక్టోబర్ 04 (730)
- అక్టోబర్ 11 (754)
- అక్టోబర్ 18 (799)
- అక్టోబర్ 25 (784).

హైదరాబాద్ - మంగళూరు (07097) (బుధవారం):

- అక్టోబర్ 07 - 344 ఖాళీలు
- అక్టోబర్ 21 - 234 ఖాళీలు
- అక్టోబర్ 28 - 703 ఖాళీలు.
- నవంబర్ 04 - 640
- నవంబర్ 11 - 693
- నవంబర్ 18 - 643
- నవంబర్ 25 - 635 బెర్త్‌లు ఖాళీ.

తిరుపతి, నరసాపూర్, కాకినాడ మార్గాల్లో నడిచే రైళ్లు:

జాల్నా - తిరుపతి (07814) (నిజామాబాద్, వరంగల్ మీదుగా) (గురువారం):

- అక్టోబర్ 08 - 340
- అక్టోబర్ 15 - 551
- అక్టోబర్ 22 - 403
- అక్టోబర్ 29 - 709
- నవంబర్ 05 - 703
- నవంబర్ 12 - 249
- నవంబర్ 19 - 597
- నవంబర్ 26 - 746 బెర్త్‌లు ఖాళీ.

నాందేడ్ - తిరుపతి (07603) (నిజామాబాద్, వరంగల్ మీదుగా) (మంగళవారం):

- అక్టోబర్ 06 - 637
- అక్టోబర్ 13 - 741
- అక్టోబర్ 20 - 967
- అక్టోబర్ 27 - 966.
- నవంబర్ 03 - 986
- నవంబర్ 10 - 653
- నవంబర్ 17 - 932
- నవంబర్ 24 - 993 బెర్త్‌లు ఖాళీ.

చర్లపల్లి - నరసాపూర్ (07063) (గుంటూరు, విజయవాడ మీదుగా) (సోమవారం):

- అక్టోబర్ 05 - 458
- అక్టోబర్ 12 - 306
- అక్టోబర్ 19 - 444
- అక్టోబర్ 26 - 466.
- నవంబర్ 02 - 466
- నవంబర్ 09 - 470
- నవంబర్ 16 - 470
- నవంబర్ 23 - 470 బెర్త్‌లు ఖాళీ.

సికింద్రాబాద్ - కాకినాడ (07039) (గుంటూరు, విజయవాడ మీదుగా) (బుధవారం):

- అక్టోబర్ 07 - 726
- అక్టోబర్ 14 --459
- అక్టోబర్ 21 - 727
- అక్టోబర్ 28 - 775.
- నవంబర్ 04 - 777
- నవంబర్ 11 - 777
- నవంబర్ 18 - 777 బెర్త్‌లు ఖాళీ

గమనిక: ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకునే కొద్దీ ఈ ఖాళీ సీట్ల సంఖ్య మారుతూ ఉంటుంది. కాబట్టి పండగ ప్రయాణం సుఖమయంగా సాగేందుకు వీలైనంత త్వరగా ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.

ఎర్ర ఇటుకలు vs తెల్ల ఇటుకలు మీ ఇంటి నిర్మాణానికి ఏది బెస్ట్? ఈ నిజాలు తప్పక తెలుసుకోండి

జీవితకాల కష్టార్జితంతో కట్టుకునే సొంతింటి కల కలకాలం నిలవాలంటే పునాదే కాదు, గోడలూ పటిష్టంగా ఉండాలి. అయితే ఇల్లు కట్టే క్రమంలో ప్రతి ఒక్కరినీ వేధించే బిగ్ డౌట్.. తరతరాలుగా వస్తున్న ఎర్ర ఇటుకలు మేలా? లేక వాళ్ళకాలను శాసిస్తున్న ఆధునిక తెల్ల ఇటుకలు ఉత్తమమా? బలం, మన్నిక, ఖర్చుల విషయంలో నిపుణులు ఏమంటున్నారో ఈ స్టోరీలో తెలుసుకుందాం సొంతిల్లు అనేది ప్రతిఒక్కరి జీవితకల. అందుకోసం ఎంతో శ్రమిస్తుంటారు. ఇక సొంతిల్లు కట్టుకోవాలనే ఆలోచన రాగానే ప్రతి ఒక్కరి మదిలో మెదిలే మొదటి ప్రశ్న.. గోడల నిర్మాణం కోసం సంప్రదాయ ఎర్ర ఇటుకలు వాడాలా లేక ఆధునిక తెల్ల ఇటుకలు ఎంచుకోవాలా?.. ఈ విషయంలో చాలా మంది తికమకపడుతూ తెగ ఆలోచిస్తుంటారు. ఎర్ర ఇటుకలను సాంప్రదాయ బంకమట్టితో చేసి బట్టీలలో అధిక ఉష్ణోగ్రత వద్ద కాలుస్తారు. ఇవి బరువు ఎక్కువగా ఉండి, అద్భుతమైన నిర్మాణ బలాన్ని ఇస్తాయి. మరోవైపు ఫ్లై యాష్ ఇటుకలను థర్మల్ పవర్ ప్లాంట్ల నుండి వచ్చే బూడిద, సిమెంట్, సున్నం, జిప్సం మిశ్రమాన్ని అత్యాధునిక హైడ్రాలిక్ యంత్రాలతో అధిక పీడనం వద్ద నొక్కి తయారు చేస్తారు. వీటిని బట్టీలలో కాల్చకుండా నీటితో క్యూరింగ్ చేస్తారు. దీనివల్ల ప్రతి ఇటుక ఒకే రకమైన పరిమాణంతో, పదునైన అంచులతో ఉంటాయి. సిమెంట్, ఇసుక ఆదా.. నిర్మాణ నాణ్యత.. ఖర్చుల విషయానికి వస్తే తెల్ల ఇటుకలు ముందంజలో ఉంటాయి. మెషిన్ ద్వారా తయారవడం వల్ల వీటి ఉపరితలం సమానంగా ఉండి, గోడల ప్లాస్టరింగ్ కోసం సిమెంట్, ఇసుక వాడకం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా ఎర్ర ఇటుకలతో పోలిస్తే ఇవి నీటిని చాలా తక్కువగా పీల్చుకునే స్వభావం కలిగి ఉంటాయి. దీని వల్ల గోడల్లో తేమ, లవణాలు వచ్చే అవకాశం తక్కువ. ఒక్కో ఇటుక ధర పరంగా కూడా ఎర్ర ఇటుకలతో పోలిస్తే ఫ్లై యాష్ ఇటుకలు చౌకగా లభిస్తుండటంతో మొత్తం నిర్మాణ వ్యయం తగ్గుతుంది.

పర్యావరణహితం..

పర్యావరణ కోణంలో చూసినా ఫ్లై యాష్ ఇటుకలు ఎంతో మేలైనవి. ఎర్ర ఇటుకల కోసం వ్యవసాయ యోగ్యమైన మట్టిని తవ్వడం, బట్టీల వల్ల వాయు కాలుష్యం కలగడం వంటి సమస్యలు ఉంటాయి. అదే విద్యుత్ కేంద్రాల పారిశ్రామిక వ్యర్థాలైన బూడిదతో తయారయ్యే ఫ్లై యాష్ ఇటుకలు పర్యావరణహితమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి.

ఏది బెస్ట్..?

నిపుణుల సలహా ప్రకారం.. పిల్లర్లు, బీమ్‌లతో కట్టే ఆధునిక ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ ఇళ్లకు, అపార్ట్‌మెంట్లకు ఫ్లై యాష్ ఇటుకలు అర్థికంగా, నాణ్యత పరంగా అద్భుతంగా సరిపోతాయి. పిల్లర్లు లేకుండా కేవలం గోడలపైనే స్లాబ్ భారం పడే సంప్రదాయ చిన్న ఇళ్లకు లేదా ఆర్కిటెక్చరల్ లుక్ కోసం ఎర్ర ఇటుకలను ఎంచుకోవచ్చు. నాణ్యమైన ఫ్లై యాష్ ఇటుకలను ఎంపిక చేసుకుంటే తక్కువ బడ్జెట్‌తో కలకాలం నిలిచే పటిష్టమైన ఇంటిని